జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | ఆదివారం 12 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 154 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం విశేషం: ప్రదోష వ్రతం, మాస శివరాత్రి, సూర్యోదయం: 5:33 । సూర్యాస్తమయం: 6:32 చంద్రోదయం: 4:01 । చంద్రాస్తమయం: 4:35 తిథి: బహుళ త్రయోదశి రా. 8:57 వరకు, తదుపరి చతుర్దశి నక్షత్రం: రోహిణి ఉ. 7:04 వరకు, తదుపరి మృగశిర తే. 5:24 వరకు, తదుపరి ఆరుద్ర యోగం: వృద్ధి రా. 8:04 వరకు, తదుపరి ధ్రువ కరణం: గరజి ఉ. 10:11 వరకు, తదుపరి వణిజ రా. 8:57 వరకు, తదుపరి భద్ర

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

# గర్గుల్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నికలు

**గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**

**కాంగ్రెస్ నాయకుల పిలుపు**



**కామారెడ్డి ప్రతినిధి జూలై 11 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నికలు శనివారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు, మహిళలు, గ్రామ పెద్దలు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరైన ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు పార్టీ జెండాకు - మిగతా 2లో

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే

# భూ రీ-సర్వే లక్ష్యం

**భూ భారతి విజయవంతమైన అమలుకు రీ-సర్వే కీలకం : మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**మార్చి--2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలి**

**సాదాబైనామా దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్కే ఇళ్ల పంపిణీ వేగవంతం చేయాలని ఆదేశం**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రి**



**కామారెడ్డి ప్రతినిధి, జూలై 11 (ప్రజాజ్యోతి):**

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ఒ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే విజయవంతం కావడం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పీ. గౌతమ్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ వి. విక్టర్, ఆర్డీవో ఎన్.వై. గిరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, ప్రజా - మిగతా 3లో

# 2025--26 ఉపాధి హామీ నిధుల్లో కామారెడ్డి మండలానికి అన్యాయం?

**14 గ్రామ పంచాయతీలకు ఏడాది కాలంగా పెండింగ్‌లో బిల్లులు**

**సుమారు రూ.16 లక్షల నిధులు విడుదల కాక ఇబ్బందుల్లో గ్రామ పంచాయతీలు**

**అభివృద్ధి పనులకు ఆటంకం.. జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకోవాలని డిమాండ్**



# రైతులకు టెన్షన్ టెన్షన్!



**భూంపల్లి రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న విద్యుత్ అధికారులు..!**

**నేలకు అతి దగ్గరగా వేలాడుతున్న విద్యుత్ తీగలతో ప్రాణభయం**

**ఏఈ, ఏఏఈ, లైన్‌మెన్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన శూన్యం**

**ప్రమాదం జరిగే ముందే చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్‌కు సామూహిక ఫిర్యాదు చేస్తామని గ్రామస్తుల హెచ్చరిక**

**కామారెడ్డి ప్రతి నిధి జూలై 11 ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లా,సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలోని రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామ ప్రజలు ప్రస్తుతం ప్రతి రోజు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. గ్రామంలోని వ్యవసాయ పొలాల మధ్యగా వెళ్లే విద్యుత్ లైన్లు అత్యంత ప్రమాదకరంగా మారినా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామ ప్రజలు - మిగతా 2లో



# రైతులకు టెన్షన్ టెన్షన్!

-మొదటిపేజీ తరువాయి

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాల్సిన విద్యుత్ తీగలు ప్రస్తుతం కేవలం నాలుగు నుంచి ఐదు అడుగుల ఎత్తులో మాత్రమే వేలాడుతూ ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనన్న భయంతో రైతులు పొలాల్లో పనులు చేస్తున్నారు. గ్రామంలోని పలు వ్యవసాయ భూములపై నుంచి వెళ్లే విద్యుత్ లైన్లు సంవత్సరాలుగా కిందికి వంగిపోయి మనుషుల ఎత్తుకు సమీపంగా చేరుకున్నాయని రైతులు చెబుతున్నారు. ఈ తీగల కిందగానే రైతులు నిత్యం వ్యవసాయ పనులు చేయాల్సి వస్తుండగా, కూలీలు కలుపు తీయడం, ఎరువులు వేయడం, మందులు పిచికారీ చేయడం, పంట కోతలు కోయడం వంటి పనులు తీవ్ర భయాందోళనల మధ్య కొనసాగిస్తున్నారు. చిన్న పొరపాటు జరిగినా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనులకే కాకుండా పశువులను మేపడానికి వెళ్లే గ్రామస్తులకు కూడా ఇదే పరిస్థితి నెలకొంది. గేదెలు, ఎద్దులు, మేకలు వంటి పశువులు విద్యుత్ తీగలకు అత్యంత సమీపంలో తిరుగుతున్నాయని, ఒకవేళ తీగలు తెగిపడినా లేదా మరింత కిందికి వంగినా భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. పశువులు విద్యుత్ షాక్‌కు గురైతే రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. గ్రామంలోని చిన్నారులు కూడా తరచూ పొలాల వద్దకు వెళ్లడం జరుగుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో వారి భద్రతపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని గ్రామ పెద్దలు తెలిపారు. పొలాలకు వెళ్లే ప్రతి ఒక్కరూ గుండెల్లో భయంతోనే వెళ్లాల్సి వస్తోందని, గ్రామ ప్రజలందరూ అభద్రతాభావంతో జీవిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈ సమస్య మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా ఇప్పటికే కిందికి వంగిన తీగలు మరింత దిగిపోయే అవకాశం ఉందని, తడి నేల వల్ల విద్యుత్ ప్రసరణ పెరిగి మనుషులు, పశువులు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు అధికమని హెచ్చరిస్తున్నారు. వర్షం పడుతున్న సమయంలో పొలాల్లో పనిచేయడం అంటే ప్రాణాలతో చెలగాటమాడినట్లేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, రోటావేటర్లు, గడ్డి మోసే ట్రాలీలు, ఇతర వ్యవసాయ యంత్రాలు పొలాల్లోకి వెళ్లే సమయంలో ఈ విద్యుత్ తీగలు పెద్ద అడ్డంకిగా మారాయని రైతులు తెలిపారు. ఎత్తైన వ్యవసాయ యంత్రాలు తీగలకు తగిలే ప్రమాదం ఉండటంతో ప్రతి సారి భయంతోనే పనులు చేయాల్సి వస్తోందన్నారు. గ్రామ రైతుల కథనం ప్రకారం ఈ సమస్య కొత్తది కాదని, చాలా కాలంగా కొనసాగుతోందని తెలిపారు. ఎన్నిసార్లు విద్యుత్ శాఖ ఏఈ, ఏఏఈ, లైన్‌మెన్‌కు ఫిర్యాదు చేసినా వారు గ్రామానికి వచ్చి పరిస్థితిని పరిశీలించడం కూడా చేయలేదని ఆరోపించారు. తీగలను సరైన ఎత్తుకు ఎత్తడం, స్తంభాలను బలపరచడం, అవసరమైతే కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం వంటి శాశ్వత చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.రైతులు మాట్లాడుతూ, "మేము ప్రతి రోజు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పొలాలకు వెళ్తున్నాం. పశువులను మేపాలన్నా భయం, వ్యవసాయ పనులు చేయాలన్నా భయం. చిన్నపిల్లలు పొలాల వైపు వెళ్లినా గుండెల్లో దడ పుడుతోంది. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా స్పందించడం లేదు. ఒకవేళ పెద్ద ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు?" అని ప్రశ్నించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన తర్వాత విచారణలు చేసి నష్టపరిహారం ప్రకటించడం కంటే, ప్రమాదం జరగకుండా ముందుగానే చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భూంపల్లి గ్రామ ప్రజలు విద్యుత్ శాఖను ఉద్దేశించి పలు డిమాండ్లు చేశారు. గ్రామంలోని నేలకు అత్యంత దగ్గరగా వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే సరైన ఎత్తుకు ఎత్తాలని, అవసరమైన చోట కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, పాడైన తీగలను మార్చాలని, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, మొత్తం విద్యుత్ లైన్‌ను సాంకేతికంగా పరిశీలించి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. అలాగే విద్యుత్ శాఖ ఏఏఈ, ఏఈ, లైన్‌మెన్ వెంటనే గ్రామానికి వచ్చి ప్రత్యక్షంగా పరిస్థితిని పరిశీలించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు, కూలీలు, గ్రామ ప్రజలు, పశువుల ప్రాణాలను కాపాడే బాధ్యత విద్యుత్ శాఖపై ఉందని గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకపోతే గ్రామస్తులందరం కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పిస్తామని, అవసరమైతే ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి ఉద్యమానికి సిద్ధమవుతామని భూంపల్లి గ్రామ రైతులు, గ్రామస్తులు స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత కాదు... ప్రమాదం జరగకముందే అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది

**రామారెడ్డి అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ**

**విద్యతోనే పిల్లల భవిష్యత్తు ఉజ్వలమవుతుందని గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్**



**కామారెడ్డి ప్రతినిధి, జూలై 11 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ప్రభుత్వం అందజేసిన నూతన దుస్తుల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల్లో పరిశుభ్రత, క్రమశిక్షణతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థలపై విశ్వాసం పెంపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు స్వయంగా నూతన దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించి ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

అంగన్‌వాడీ టీచర్ అంజమ్మ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న దుస్తులు చిన్నారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా సమానత్వ భావనను కూడా పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి చిన్నారి ప్రతిరోజూ అంగన్‌వాడీకి హాజరై విద్యతో పాటు ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీ హెల్పర్ సత్తవ్వ చిన్నారులకు దుస్తుల పంపిణీలో సహకరించగా, వార్డు సభ్యురాలు చౌకి చిన్న లక్ష్మి మాట్లాడుతూ చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న దుస్తులు, పోషకాహారం, విద్యా సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు. చిన్నారులు నూతన దుస్తులు ధరించి ఆనందంగా కనిపించగా, కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, అంగన్‌వాడీ టీచర్ అంజమ్మ, హెల్పర్ సత్తవ్వ, వార్డు సభ్యురాలు చౌకి చిన్న లక్ష్మి, గ్రామ ప్రజలు, విద్యార్థులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి వ్యవస్థను రద్దు చేసి రైతులకు పూర్తి భద్రత కల్పించే లక్ష్యంతో భూ భారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినప్పటికీ ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి భూ రీ-సర్వే అత్యంత అవసరమని వివరించారు.

ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి భూ భారతిలో ప్రత్యేక అవకాశం కల్పించినట్లు తెలిపారు. దరఖాస్తుల తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా తెలియజేసి, అర్హులైన వారికి నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు.

భూ భారతి అమలు సమర్థవంతంగా సాగాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వే తప్పనిసరి అని నిపుణులు సూచించారని, అందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. రాష్ట్రంలో శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు -- లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

నక్షాలు లేని ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన రీ-సర్వే ద్వారా 95 శాతం వరకు భూ వివాదాలు పరిష్కారమయ్యాయని మంత్రి తెలిపారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. మార్చి--2027 నాటికి మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా రీ-సర్వే పూర్తి చేయాలని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు.



రీ-సర్వే పనుల్లో పాల్గొనే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం రూ.10 అదనంగా, మొత్తం రూ.60 చెల్లిస్తామని ప్రకటించారు. చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని, జూలై 28లోపు విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులను రద్దు చేయాలని అధికారులకు ఆదేశించారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచిన సందర్భాలను వెంటనే సరిచేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటిస్తూ, నోటీసులు త్వరగా జారీ చేసి, అర్హులైన వారి సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి మొదటి విడత ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అప్పగించి, మిగిలిన పనులకు తర్వాత నిధులు విడుదల చేయాలని మంత్రి ఆదేశించారు. రెండో విడతలో గుడిసెల్లో నివసించే కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాకపోయిన అర్హులను కూడా రెండో విడతలో చేర్చాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, తొలి విడతలో ఎంపిక చేసిన గ్రామాల్లో నవంబర్‌లోపు, రెండో విడతలో ఎంపికయ్యే గ్రామాల్లో మార్చి--2027లోపు రీ-సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పీ. గౌతమ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 41 వేల గుడిసెలను గుర్తించామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకునేలా పనులు వేగవంతం చేయాలని సూచించారు. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలను స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్లతో కుట్టిస్తున్నామని తెలిపారు. జూలై 15లోపు బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందజేసి, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన చేనేత సహకార సంఘం ఎన్నికల కోలాహలం...





**ప్రజా జ్యోతి బోధన్ జులై 11..** బోధన్ డివిజన్ చేనేత సహకార కార్మిక సంఘం ఎన్నికల కోలాహలం శుక్రవారంతో ముగిసింది. డైరెక్టర్ పదవుల కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్కంఠభరితంగా పోలింగ్ నిర్వహించగా, సభ్యులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ఫలితాల్లో అధ్యక్షుడిగా లోల శంకర్, ఉపాధ్యక్షుడిగా మొత్కూర్ నారాయణ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా పత్తి గంగారాం, మొత్కూర్ లక్ష్మణ్, శ్యామ్ సుందర్, మొత్కూర్ సాయిలు, తాటిపాముల విజయ్, మొత్కూర్ కళావతి, లక్ష్మి విజయం సాధించారు. విజేతలను పలువురు ప్రజాప్రతినిధులు, చేనేత కార్మికులు, సంఘ సభ్యులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గం చేనేత కార్మికుల సంక్షేమం, సంఘ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగియడంతో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆయిల్ పామ్ సాగుపై ద్రుష్టి పెంచాలి. రైతన్నలు..




**ప్రజా జ్యోతి.బోధన్ జులై 11..** బోధన్ మండలంలోని భవానిపేట్ గ్రామంలో ప్రేనిక్యూ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఉద్యాన, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ను నిర్వహించారు. ఆయిల్ పామ్ పంటపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు పొందుతూ, దిగుబడి సాధిస్తున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తు మరికొన్ని ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును పెంచుతున్నారు. భవానిపేట్ గ్రామంలో పల్లెంపాటి కిరణ్ బాబు అనే రైతు 4 సంవత్సరాల క్రితం 7.50 ఎకరాలలో ఆయిల్ పామ్ చెట్లు నాటారు. సులువైన తేలికైన చేతతొ అధిక దిగుబడులు సాధిస్తూ నేడు మరొక 5.50 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు మొక్కలు నాటారు. అదే గ్రామానికి చెందిన గొడవర్తి శ్రీనివాస్ అనే రైతు మరొక 5.50 ఎకరాల్లో, బలుసు శ్రీనివాస్ అనే రైతు 2.50 ఎకరాల్లో మరియు శ్రీనివాస్ క్యాంప్ గ్రామంకు చెందిన నరసరాజు ఇంకొ 7 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును పెంచుతున్నారని వ్యవసాయ శాఖ ఏడిఏ బొబ్బ శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ హెచ్ఈఓ అసర్, నిజామాబాద్ జిల్లా ప్రేనిక్యూ కంపెనీ మేనేజర్ సాయి కిరణ్, క్లస్టర్ అధికారులు సంపత్, అమూల్, శ్రీనివాస్, రైతులు,ఆంజనేయులు, సుబ్బారావు, ఎల్లారావు, రంగారావు, కిరణ్ బాబు పాల్గొన్నారు.

## సాలూరఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలో సర్ ప్రక్రియ కార్యక్రమం సెల్ఫ్ డెస్క్ చాలా వేగంగా కొనసాగుతుంది..



**ప్రజా జ్యోతి బోధన్ జూలై 11..** నిజామా బాద్ జిల్లా సాలూర మండలంలోని సర్ ప్రక్రియ సెల్ఫ్ డేస్ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఐకెపి సిబ్బంది బిఎల్ఓ లు. తమ మండలంలోని ప్రజలకు సర్ సంబంధించిన ఫామ్స్ హాలో ఎటువంటి తప్పు తడకలు లేకుండా సక్రమంగా దగ్గర ఉండి సర్ ఫామ్స్ ను నింపడం జరుగుతుంది. ప్రజలు అంగన్వాడి టీచర్లను గెలవలను సంప్రదించి తమ పాంసులను ఫిలప్ చేయించుకుంటున్నారు

## బోటు ప్రమాదంలో తెలుగువారి మృతి సహాయ కార్యక్రమాలకు సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద:** వియత్నాం పర్యటనకు వెళ్లిన తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు పర్యాటకులు అక్కడ బోటు ప్రమాదంలో మరణించారనే సమాచారంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రగ్భ్ఞాంతిని వ్యక్తం చేశారు. వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపంలో పర్యటనకు వెళ్లిన భారతీయులు బోటు ప్రమాదంలో మరణించారన్న సమాచారంపై ముఖ్యమంత్రి వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు.ప్రమాద వివరాలను తెలుసుకోవడంతో పాటు సహాయక చర్యలను ముమ్మరం చేయడంలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు వియత్నాంలోని భారతీయ ఎంబసీ కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని ఆదేశించారు.ఈ ప్రమాదంలో తెలుగువారు ఉన్నారని ప్రాథమిక సమాచారం అందిన నేపథ్యంలో పూర్తి సమాచారం తీసుకోవాలని, ఈ ఘటనలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.

# గర్గుల్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి
నాయకులు వందనం చేసి, కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను గ్రామంలోని ప్రతి కుటుంబానికి చేరవేసే దిశగా సమష్టిగా పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతాల దివ్య రవితేజ గౌడ్, డీసీసీ సెక్రటరీ రవితేజ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి అభినందనలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి వారు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అత్యంత ప్రజాస్వామ్య విలువలు కలిగిన రాజకీయ పార్టీ అని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో బలమైన కమిటీలు ఏర్పడితేనే ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం సాధ్యమవుతుందని అన్నారు. రైతులు, కూలీలు, మహిళలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజలకు అండగా నిలవాలని సూచించారు.

ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తల మధ్య ఐక్యత నెలకొల్పడం, కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించడం, యువతకు అవకాశాలు కల్పించడం, మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం, గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చురుకుగా పనిచేయడం నూతన కమిటీల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రజలకు వివరించాలని సూచించారు.

గర్గుల్ గ్రామ కాంగ్రెస్ పార్టీకి ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు ఈ విధంగా ఉన్నారు:

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు: నరసింహులు
జనరల్ సెక్రటరీ: శ్యామ్ ప్రకాష్
సెక్రటరీ అశోక్ రెడ్డి
ఉపాధ్యక్షులు: చింతాల యాదగౌడ్, గడ్డం కమలాకర్ రెడ్డి, రాజేష్ రెడ్డి.
యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు: నారాయణపురం సంతోష్
యూత్ ఉపాధ్యక్షుడు: నిమ్మ భాను
యూత్ సెక్రటరీ: టామ్ టామ్ శ్యామ్.
బీసీ సెల్ అధ్యక్షుడు: బ్రహ్మచారి
ఎస్సీ సెల్ అధ్యక్షుడు: మద్దెల బాలలింగం
ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు: వంశీ.
కోశాధికారులు: పెద్ద గంగరాజు, తలారి లింగం.

మైనారిటీ విభాగానికి కూడా బాధ్యులను నియమించినట్లు నాయకులు తెలిపారు.

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, గ్రామంలోని ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో చురుకైన పాత్ర పోషిస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతమే రాబోయే ఎన్నికల్లో విజయానికి పునాది అవుతుందని అన్నారు. కార్యకర్తలు ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని, గ్రామంలో ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. యువతను రాజకీయాల్లోకి తీసుకురావడం, మహిళలకు సముచిత ప్రాధాన్యం కల్పించడం, సామాజిక వర్గాలన్నింటినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ జెండాలు, నినాదాల నడుమ కార్యక్రమం ఉత్సాహంగా సాగి విజయవంతంగా ముగిసింది. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని నాయకులు మరోసారి పిలుపునిచ్చారు.

# కోర్టు కేసుల సత్వర విచారణకు సమన్వయంతో పనిచేయాలి

**కోర్టు డ్యూటీ అధికారులు, కోర్టు లైజన్ అధికారులతో సమీక్ష సమావేశం**

**బాధితులకు సత్వర న్యాయం అందేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి**

**జిల్లా ఎస్పీ డి.జానకి,**




**మహబూబ్‌నగర్ :** జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.జానకి, రు పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు కోర్టు డ్యూటీ అధికారులు మరియు కోర్టు లైజన్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కోర్టు విచారణలో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సాక్షులు సకాలంలో కోర్టుకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తీవ్రమైన నేరాలు, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, పోక్సో, హత్య, దోపిడీ తదితర కేసుల విచారణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కోర్టు డ్యూటీ అధికారులు, కోర్టు లైజన్ అధికారులు, దర్యాప్తు అధికారులు మరియు ప్రభుత్వ అభియోగ న్యాయవాదుల మధ్య సమన్వయం మరింత మెరుగుపరచి, కేసులలో నిందితులకు శిక్షలు పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కోర్టు సమన్లు, వారెంట్లు, ప్రొక్లమేషన్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కేసుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీసూచించారు. ఈ సమీక్ష సమావేశం నందు ఆఅఖీః ఆూఖ రమణా రెడ్డి, ఆఅఖీః ఇన్స్పెక్టర్ నర్సింలు, ఎ సెల్ ాఎ రవి, కోర్టు లైజన్ అధికారులు మరియు కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నా

# ముఖ్యమంత్రికి ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్తాం

## - మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**కొత్తగూడెం :** అమలుకు నోచుకోని హామీలతో అధికారంలోకి వచ్చి, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతామని మాజీ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లా చింతకాని పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. పాలన చేతగాక ప్రతిపక్ష నాయకులను దూషించడం సరైంది కాదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. హామీలు అమలు చేయడం చేతగాని ముఖ్యమంత్రి, కేసీఆర్, కేటీఆర్,



హరీష్ రావు లను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో అగ్రభాగాన నిలిచిందని, నేటి కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో దివాలా తీసి అప్పులపాలు అయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేతనైతే రాజీనామా చేసి ఎన్నికల్లో గెలవాలని సవాల్ విసిరారు. ప్రాజెక్టులపై కనీసం అవగాహన లేని ముఖ్యమంత్రిని ప్రజలు అసహ్యించుకుం టున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో పది స్థానాలు బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలపై అవాకులు చవాకులు పేలితే కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, అనుదీప్, రాజు గౌడ్, రవిచంద్ర, సింధూ తపస్వి, లావుడియా సత్యనారాయణ, కొట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన అలవాట్లు.. ఆనందకర బాల్యం

## - రుద్రంపూర్‌లో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ ర్యాలీ

**కొత్తగూడెం :** పిల్లల్లో నులి పురుగుల సమస్యను నివారించి, వారి ఆరోగ్యవంతమైన ఎదుగుదలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జూలై 13న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంను నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, యువతకు అల్బెండజోల్ మాత్రలను ఉచితంగా అందజేయనుంది. ఇందులో భాగంగా చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఏ.నాగ కుమారి ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నులి పురుగులు కలుషిత ఆహారం, నీరు, పరిశుభ్రత లోపం వల్ల శరీరంలోకి ప్రవేశించి పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, కడుపు నొప్పి, ఎదుగుదల మందగించడం వంటి సమస్యలకు దారితీస్తాయన్నారు. ఈ నేపథ్యంలో పిల్లలకు ఆరోగ్య శాఖ సూచించిన మేరకు నులి పురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఆరోగ్య నిపుణులు సూచించిన ముఖ్య జాగ్రత్తల్లో భోజనానికి ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవడం, గోళ్లను శుభ్రంగా ఉంచుకోవడం, చెప్పులు ధరించడం, మరుగుదొడ్లను వినియోగించడం, సురక్షితమైన తాగునీరు సేవించడం, ఆహారాన్ని పరిశుభ్రంగా తయారు చేసి, మూతపెట్టి ఉంచడం ఉన్నాయి. అలాగే నులిపురుగుల నివారణ మాత్రలు పూర్తిగా సురక్షితమైనవని, అవి పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వైద్యాధికారులు తెలిపారు.



తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా మాత్ర వేయించి, ఆరోగ్యవంతమైన భవిష్యత్‌కు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. "ఆరోగ్యకరమైన అలవాట్లు ? ఆనందకర బాల్యం" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆరోగ్య శాఖ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ సుభద్రమ్మ, పాఠశాల ప్రధాన ఉపాధ్యా యురాలు సత్యవతి, టీచర్ రాజరాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొనాలి

**క్యాసంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**కామారెడ్డి, ప్రతి నిధి జూలై 11: ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించి, ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా ఈ ప్రక్రియలో పాల్గొని తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో కీలకమైనదని అన్నారు. గ్రామంలో ఇప్పటివరకు ఎస్ఐఆర్ ఫారాలు నింపని వారు ఎవరైనా ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత ఫారాన్ని పూర్తి చేసి గ్రామ బీఎల్‌వోకు అందజేయాలని సూచించారు. గడువు చాలా తక్కువగా ఉన్నందున చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే ఫారాలను సమర్పించాలని కోరారు. ప్రతి కుటుంబం ఈ విషయాన్ని బాధ్యతగా తీసుకుని తమ కుటుంబ సభ్యులందరి ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు, చేర్పులు లేదా మార్పులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆయన తెలిపారు. గ్రామంలో ఒక్క అర్హ ఓటరు కూడా ఈ ప్రక్రియకు దూరం కాకుండా ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసేందుకు సహకరించాలని నిర్ణయించారూ

# 2025--26 ఉపాధి హామీ నిధుల్లో కామారెడ్డి మండలానికి అన్యాయం?



**కామారెడ్డి, ప్రతి నిధి జూలై 11 (ప్రజాజ్యోతి** 2025--26 ఆర్థిక సంవత్సరానికి (2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కింద చేపట్టిన పనులకు సంబంధించిన నిధులు కామారెడ్డి మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు పూర్తిస్థాయిలో అందలేదని గ్రామ పంచాయతీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ.16 లక్షల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వారు పేర్కొంటున్నారు.

స్థానిక ప్రతినిధుల వివరాల ప్రకారం, ఇదే కాలానికి జిల్లాలోని ఇతర మండలాల్లో పలు బిల్లుల చెల్లింపులు జరిగినప్పటికీ, కామారెడ్డి మండలంలోని గ్రామ పంచాయతీలు మాత్రం నిధుల కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ పరిస్థితి కారణంగా గ్రామాల పరిపాలన, అభివృద్ధి పనులు, అత్యవసర నిర్వహణ కార్యక్రమాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని వారు చెబుతున్నారు.

2025--26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో చెరువుల పూడికతీత, మట్టి పనులు, వర్షపు నీటి సంరక్షణ, కాలువల శుభ్రత, పల్లె ప్రకృతి వనాల నిర్వహణ, మొక్కల సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వంటి పలు పనులు చేపట్టారు. ఈ పనులు పూర్తయినప్పటికీ వాటికి సంబంధించిన బిల్లులు విడుదల కాకపోవడంతో గ్రామ పంచాయతీలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని సమాచారం.

నిధులు అందకపోవడంతో కొన్ని గ్రామ పంచాయతీలు అత్యవసర సేవలను కూడా పరిమిత వనరులతో నిర్వహించాల్సి వస్తోందని స్థానిక వర్గాలు చెబుతున్నాయి. పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీటి సరఫరా, చిన్నపాటి మరమ్మతులు, గ్రామాల నిర్వహణ వంటి పనులపై దీని ప్రభావం పడుతోందని వారు పేర్కొంటున్నారు.

ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న కూలీలు, పనులకు యంత్రాలు అందించిన యజమానులు, అవసరమైన సామగ్రి సమకూర్చిన స్థానిక సరఫరాదారులు కూడా బిల్లుల చెల్లింపులు ఆలస్యం కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. చెల్లింపులు ఎప్పుడు జరుగుతాయో స్పష్టత లేకపోవడంతో గ్రామాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని స్థానికులు అంటున్నారు.

గ్రామ పంచాయతీ ప్రతినిధుల అభిప్రాయం ప్రకారం, ఉపాధి హామీ నిధులు గ్రామీణ అభివృద్ధికి కీలకమైన వనరు. అవి సకాలంలో అందకపోతే అభివృద్ధి పనుల వేగం తగ్గడమే కాకుండా, గ్రామ పంచాయతీల సాధారణ పరిపాలన కూడా ఇబ్బందుల్లో పడుతుంది. అందువల్ల పెండింగ్‌లో ఉన్న నిధులను అత్యవసరంగా విడుదల చేయాలని వారు కోరుతున్నారు.

ఈ అంశంపై జిల్లా యంత్రాంగం స్పందించి, 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను పరిశీలించి, అర్హమైన నిధులను త్వరితగతిన విడుదల చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే నిధుల విడుదలలో జాప్యానికి గల కారణాలను స్పష్టం చేసి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మత్తడి పోచమ్మ ఆలయంలో చోరీ.

**. సీసీటీవీ ఆధారంగా నిందితుడి అరెస్ట్**

**బంగారు పుస్తె, వెండి మట్టెల అపహరణ.. రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

**కామారెడ్డి ప్రతినిధి జూలై 11 ప్రజా జ్యోతి** రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రసిద్ధ మత్తడి పోచమ్మ ఆలయంలో జరిగిన చోరీ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆలయంలో దుండగుడు చోరికి పాల్పడి అమ్మవారికి అలంకరించిన విలువైన బంగారు పుస్తె, వెండి మట్టెలను అపహరించడంతో భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేవాలయాల్లో వరుసగా జరుగుతున్న చోరీలు భక్తుల్లో భద్రతపై ఆందోళనకు గురిచేస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు. ఆలయ నిర్వాహకులు గమనించిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా, రామారెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్సై టి. మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ఫుటేజీని సేకరించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఫుటేజీలో అనుమానాస్పదంగా సంచరించిన వ్యక్తిని గుర్తించి ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన కమ్మరి సంజీవ్గా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీకి పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో అరెస్టు చేసి శనివారం న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించినట్లు పోలీసులు వెల్లడించారు. చోరీకి గురైన బంగారు పుస్తె, వెండి మట్టెల విలువపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించి మరెవరైనా ఉన్నారా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ ఘటనతో ఆలయ భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాల్లో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని, సీసీటీవీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు రాత్రి వేళల్లో పోలీసు గస్తీ పెంచాలని స్థానికులు కోరుతున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కేసును ఛేదించిన రామారెడ్డి పోలీసుల పనితీరును స్థానికులు అభినందించారు. సీసీటీవీ సాంకేతికతను వినియోగించి తక్కువ సమయంలోనే నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**కరీంనగర్ :** భూ భారతి చట్టం సమర్ధవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి, శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ఉన్నతాధికారులు పాల్గొనగా..కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ చిత్రా మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, తిరస్కరణ లకు గల కారణాలను గుర్తించి పరిష్కరించా లని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్ధవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్







ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది,పరికరాలు, మౌళిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా,సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ చిత్రా మిశ్రా జిల్లా అధికారులతో మాట్లాడారు. జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూముల రీ సర్వేకు సంబంధించి.. గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సమస్యలున్న చోట దరఖాస్తులు స్వీకరించి సత్వరం పరిష్కరించాలని పేర్కొన్నారు. గ్రామాల వారీగా జేపీఓ, ఏఈఓ, సర్వేయర్లను భాగస్వాముల్ని చేసి ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. భూములను రీ సర్వే చేసే లైసెన్స్ సర్వేయర్లు వెంటనే విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేకు అవసరమైన పరికరాలను కొన్నింటిని ఇప్పటికే తెప్పించామని.. మరికొన్నింటిని త్వరలోనే తీసుకొస్తామని పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి ఆట మొదలు పెట్టాడు

117 సీట్లు గెలిపించుకునే ప్లాన్ రేవంత్ రెడీ చేశాడు

రేవంత్ వ్యూహాలు, నిర్ణయాలకు మా మద్దతు ఉంటుంది

రేవంత్ ఆలోచనలతో మాకు ఏకాభిప్రాయం ఉంటుంది

సీట్లు ఎవరికి ఇవ్వాలనే అంశం సీఎం, పీసీసీ చీఫ్, ఇంచార్జీ నిర్ణయాన్ని బట్టి ఉంటుంది

అధిష్ఠానం హరీష్ పై పోటీ చేయమంటే సిద్ధమే

నేను సంగారెడ్డిలో పోటీ చేయనన్నాను కానీ వేరే దగ్గర పోటీ చేయనని చెప్పలేదు

పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి

**హైద్రాబాద్ :** రేవంత్ రెడ్డి ఆట మొదలు పెట్టాడు117 సీట్లు గెలిపించుకునే ప్లాన్ రేవంత్ రెడీ చేశాడురేవంత్ వ్యూహాలు, నిర్ణయాలకు మా మద్దతు రేవంత్ ఆలోచనలతో మాకు ఏకాభిప్రాయం ఉంటుందని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి తెలిపారు. శనివారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ సీట్లు ఎవరికి ఇవ్వాలనే అంశం సీఎం, పీసీసీ చీఫ్, ఇంచార్జీ నిర్ణయాన్ని బట్టి ఉంటుందిఇంత ముందు ఎన్నికల గురించి ఆలోచించడం సరైన ఆలోచనేరెండవ సారి ప్రభుత్వం తెచ్చేందుకు నిర్ణయాలు తీసుకునే హక్కు రేవంత్ కి ఉందన్నారు. ఎవరి సర్వేలు వారికి అనుకూలంగా



చేస్తారుసర్వేలను చూసి టెన్షన్ పడాల్సిన అవసరం లేదుఎమ్మెల్యేల పనితీరు దృష్టిలో పెట్టుకునే సీఎం పలువురికి సూచనలు ఇస్తున్నారునేను సంగారెడ్డిలో పోటీ చేయను అన్నానువేరే దగ్గర పోటీ చేయనని చెప్పలేదన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం లేడీ ఉన్నా, జనరల్ ఉన్నా నిర్మలనే క్యాండేట్ సీఎం సూచనలతో ఎమ్మెల్యేలు అలెర్ట్ అవుతున్నారుసీఎం చెప్పడంతో పలువురు ఎమ్మెల్యేలు తమ తీరు మార్చుకుంటున్నారు సీఎం చెప్పిన తర్వాత కూడా తీరు మారకపోతే సీటు ఇవ్వాలో లేదో సీఎం, పీసీసీ చీఫ్, ఇంచార్జీ నిర్ణయం తీసుకుంటారన్నారు. అపోజిషన్ ఎప్పుడూ రూలింగ్ పార్టీని ఎటాక్ చేస్తుందిరాజకీయ నీతి కూడా అదేకేసీఆర్ మొదటిసారి సీఎం అయినప్పుడు కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని సర్వేలు చెప్పాయియాక్టివ్ లేని వాళ్ళని సీఎం రేవంత్ అలెర్ట్ చేస్తున్నారుఅలెర్ట్ చేసిన తర్వాత కూడా తీరు మార్చకపోతే వేటు తప్పదుమేమే తోపులు అంటే నడవదుపెద్ద పెద్ద తోపులను కూడా పక్కన పెట్టిన సందర్భాలు ఉన్నాయిసిట్టింగ్ ఎమ్మెల్యే తోపు కాదు సీఎం, పీసీసీ చీఫ్, ఇంచార్జీ మాత్రమే తోపులురాజకీయాల్లో పర్మినెంట్ గా ఎవరూ తోపులు ఉండరన్నారు. అధిష్ఠానం హరీష్ పై పోటీ చేయమంటే సిద్ధమే అధిష్ఠానం సిద్దిపేటలో పోటీ చేయమంటే తప్పకుండా చేస్తానన్నారు

# జిల్లాలో యూరియా కొరత లేదు..

ప్రతి రైతుకు, ప్రతి పొలానికి అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంది

గతేడాదితో పోలిస్తే రెట్టింపు యూరియా విక్రయాలు

54,805 మంది రైతులు ఇప్పటికే యూరియా కొనుగోలు

ఫెర్టిలైజర్ సప్లై యాప్‌తో పారదర్శక సరఫరా

స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు రైతు సేవా కేంద్రాల్లో ప్రత్యేక సహాయం

**మచిలీపట్నం:** జిల్లాలో యూరియా కొరతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి రైతుకు, ప్రతి మడికి, ప్రతి పొలానికి అవసరమైనంత యూరియాను అందించే బాధ్యతను ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో ఆయన యూరియా లభ్యత, సరఫరా వ్యవస్థపై వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందవద్దని తెలిపారు. గత ఏడాది జూన్ నెలాఖరు నాటికి జిల్లాలో 4,732 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని, ఈ ఏడాది అదే కాలానికి ఇప్పటికే 10,088 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించామని తెలిపారు. గతేడాదితో పోలిస్తే దాదాపు రెట్టింపు స్థాయిలో యూరియా పంపిణీ జరిగిందని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 54,805 మంది రైతులు యూరియాను కొనుగోలు చేశారని, జిల్లాలో తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు అవసరానికి మించి ముందుగానే కొనుగోలు చేయకుండా, అందరికీ సమానంగా యూరియా అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఫెర్టిలైజర్ సప్లై యాప్‌ను అమలు



చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ యాప్ అమలుకు రాష్ట్రంలో కృష్ణా, కాకినాడ జిల్లాలను పైలట్ జిల్లాలుగా ఎంపిక చేశారని చెప్పారు. కొత్త వ్యవస్థ ప్రారంభంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురైనా, వాటిని వెంటనే కేంద్ర, రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం యూరియా సరఫరా ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, అప్పుడప్పుడు సర్వర్ నెమ్మదించడం వంటి స్వల్ప సమస్యలు మినహా ఎలాంటి ఇబ్బందులు లేవని వివరించారు. స్మార్ట్‌ఫోన్ లేని రైతులు కూడా ఇబ్బంది పడకుండా ప్రతి రైతు సేవా కేంద్రంలో ప్రత్యేక సహాయ కేంద్రాలు (హెల్ప్‌డెస్క్‌లు) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతుల తరఫున యాప్‌లో బుకింగ్ చేయించే ఏర్పాట్లు చేశామని, రైతుల సొంత మొబైల్ లేదా అందుబాటులో ఉన్న స్మార్ట్‌ఫోన్ ద్వారా కూడా నమోదు చేసే అవకాశం కల్పించామని చెప్పారు. స్మార్ట్‌ఫోన్ లేకపోవడం లేదా నిరక్షరాస్యత కారణంగా ఏ రైతుకూ యూరియా అందక ఇబ్బంది పడిన ఘటన తమ దృష్టికి రాలేదన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి జ్యోతి రామణి, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, అగ్రికల్చర్ ఆఫీసర్ శాంతి పాల్గొన్నారు.

## శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే డాక్టర్ : కవ్వంపల్లి

**రాజన్న సిరిసిల్ల :** ఇల్లంతకుంట మండల కేంద్రంలో శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో బీమా కలిగి ఉండి ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై బాధిత కుటుంబాలకు బీమా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబాలకు బీమాసంస్థలు అందించే సాయం కొంత మేరకు ఆర్థిక భరోసానిస్తాయన్నారు. శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ బీమా పథకాల ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. "ప్రతి ఒక్కరూ జీవిత బీమా, ఆరోగ్య బీమా వంటి పాలసీలు తీసుకోవాలని, నెలకు కొంత మొత్తం కట్టి భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల ద్వారా ప్రజలకు అండగా ఉంటోందని చెప్పారు. ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వం కలిసి పని చేస్తేనే పేదలకు నిజమైన సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ ఫైనాన్స్ మండల మేనేజర్, సిబ్బందితోపాటు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మామిడి రాజు, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, రావికంటి భాగ్యలక్ష్మి, నేరెళ్ల విజయ్ గౌడ్, తీగల భాగ్యలత-నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన బూత్ స్థాయి అధికారిపై క్రమశిక్షణా చర్యలు

**బద్వేలు ఆర్డిఓ చంద్రమోహన్.**



**బద్వేలు :** 124-బద్వేల్ (ఎస్సి) అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని గోపవరం మండలం, పోలింగ్ కేంద్రం నెం. 265, యన్.రామాపురం గ్రామానికి బూత్ స్థాయి అధికారిగా విధులు నిర్వహిస్తున్న జి. గుర్రప్ప, గ్రామ రెవెన్యూ అధికారిగా సర్ -2026 కార్యక్రమంలో విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించబడింది. అనగా, ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాన్ని అందజేయడం, 2002 నాటికి అర్హులైన వారి వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నమోదు చేయించడం, అలాగే వాటిని బూత్ లెవెల్ యాప్‌లో ఆన్‌లైన్ చేయించడం వంటి విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించారు. సంబంధిత అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ విధుల్లో ఎలాంటి మెరుగుదల కనబరచలేదు. భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందున జిల్లా ఎన్నికల అధికారిడ జిల్లా కలెక్టర్, కడప పోలింగ్ కేంద్రం నెం. 265, యన్. రామాపురం గ్రామానికి బూత్ స్థాయి అధికారిగా విధులు నిర్వహిస్తున్న జి.గుర్రప్ప, గ్రామ రెవెన్యూ అధికారిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టి, విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది. అందువల్ల, అందరు బూత్ స్థాయి అధికారులకు తెలియజేయునదేమనగా, భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఎవరు విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా, వారి పై సంబంధిత నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలియజేయడమైనది.

## నా మొదటి ఆరు నెలల 6లక్షల జీతం.. హరీష్ అన్నకే...!!



**సిద్దిపేట :** సహాయం పొంది మరిచే ఈరోజుల్లో నాకు ఇంజనీరింగ్ సిటు ఇప్పించావు అందుకు నేను మీ ప్రజా సేవలో మీకు తోడువుతా అంటూ రోహిత్ కలసిన సందర్భం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని ఒక్క సారే ఉద్వేగాన్ని ఇచ్చింది. ఉన్నత చదువుల కోసం తాపత్రయ పడిన యువకుడికి ఇంజనీరింగ్ సిటు ఇప్పిచ్చినందుకు కృతజ్ఞత భావంతో తన మొదటి సంవత్సర ప్యాకేజి లో సగభాగం హరీష్ అన్నకే. సిద్దిపేట సేవా కార్యక్రమాలకు ఉడుత సాయం గా అందించాడు. రోహిత్ అనే సాఫ్ట్ వేర్ ఉద్యోగి సిద్దిపేట పట్టణానికి చెందిన శ్రీనివాస్, వనిత కుమారుడు రోహిత్ కు వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ అండ్ టెక్నాలజీ కళాశాల లో కంప్యూటర్ సైన్స్ లో సిటు కావాలని గతం లో హరీష్ రావు కలసి కోరడం తో నాడు తాను ఒక్క ఫోన్ తో సిటు వచ్చింది సిటు ఇప్పించడంలో మాజీ మంత్రి హరీష్ రావు చేసిన సహాయం ను రోహిత్ గుర్తుంచుకొని ఇంజనీరింగ్ పూర్తి అనంతరం రిగల్ రెక్నర్డ్ అమెరికా బహుళ జాతి సంస్థ లో రోహిత్ ఉద్యోగం సాధించాడు. వార్షిక వేతనం రూ 12లక్షలు. దింతో తన చదువు కోసం సహాయాన్ని గుర్తు పెట్టుకొని మాజీ మంత్రి హరీష్ రావు మీద ఉన్న ప్రేమ కృతజ్ఞతభావంతో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీష్ రావును కలిసి తన వార్షిక వేతనం లో సగం రూ 6లక్షలను మీకు..సమాజ సేవ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని విరాళం గా అందించారు. హరీష్ రావు సిద్దిపేట ప్రజల కోసం చేస్తున్నసామాజిక సేవ లో భాగంగా ఉడతా సాయంగా నిలిచి భాగస్వామ్యం కావాలని తన ఆకాంక్ష అని రోహిత్ పేర్కొన్నారు. రోహిత్ తీసుకున్న ఈ గొప్ప నిర్ణయం తో హరీష్ రావు ఉద్వేగ భరితుడు అయ్యాడు. యువ ఉద్యోగి రోహిత్ ఉదారత్వ స్వభావాన్ని మెచ్చుకున్నాడు నెటి తర ఉద్యోగులకు ఆదర్శమని స్ఫూర్తిదాయకమని, ఆయనను హరీష్ రావు సన్మానించి అభినందించారు

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శస్త్ర చికిత్స విజయవంతం.

**అమరావతి, :** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ముంబయిలో నిర్వహించిన శస్త్ర చికిత్స విజయవంతం అయింది. ప్రపంచ ప్రఖ్యాత ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణుడు డా. దిన్షా పార్థీవాలా నేతృత్వంలోని వైద్యుల బృందం పవన్ కల్యాణ్ కుడి భుజానికి సర్జరీ నిర్వహించారు. రొటేటర్ కఫ్ ఇంజ్యూరీతో పాటు, భుజానికి అవల్షన్ ఫ్రాక్చర్ ఉండటంతో భారీ సర్జరీ చేయాల్సి వచ్చింది, ఈ సర్జరీకి మూడున్నర గంటల సమయం పట్టింది. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు.

## క్రీడలే వారధి.. భారత్-న్యూజిలాండ్ మధ్య

# శతాబ్దపు క్రీడా సంబంధాలు

భారత్‌లో 2030 కామన్వెల్త్ గేమ్స్, ఆస్ట్రేలియాలో 2032 ఒలింపిక్స్ నేపథ్యంలో సహకారం




భారత్, న్యూజిలాండ్ మధ్య క్రీడలు ఒక శక్తిమంతమైన వారధిగా పనిచేస్తున్నాయని, ఇరు దేశాల ప్రజలను బలంగా కలుపుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో కలిసి ఆక్లాండ్‌లో జరిగిన 'స్పోర్టింగ్ షోకేస్' కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పర్యటన ద్వారా మోదీ తన క్రీడా దౌత్యానికి మరింత పదునుపెట్టారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. "భారత్, న్యూజిలాండ్ మధ్య క్రీడలు ఎల్లప్పుడూ బలమైన వారధిగా నిలిచాయి. ఈ ఏడాదితో మన మధ్య క్రీడా సంబంధాలు ఏర్పడి ఒక శతాబ్దం పూర్తవుతోంది. ఆక్లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో కలిసి నేను పాల్గొన్న స్పోర్టింగ్ షోకేస్‌లో అత్యాధునిక క్రీడా ఆవిష్కరణలను చూశాను. టెక్నాలజీ, సృజనాత్మకత క్రీడల భవిష్యత్తును ఎలా తీర్చిదిద్దుతున్నాయో, మన రెండు దేశాలను మరింత దగ్గరికి ఎలా చేరుస్తున్నాయో చూడటం అద్భుతంగా ఉంది" అని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడా భాగస్వామ్యాలను బలోపేతం చేయాలనే తన విస్తృత ప్రయత్నాల్లో భాగంగానే ప్రధాని మోదీ ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కొన్ని రోజుల క్రితమే ఆయన ఆస్ట్రేలియా పర్యటనలోనూ ఇదే తరహాలో క్రీడా సంబంధాలపై దృష్టి సారించారు. మెల్‌బోర్న్‌లోని చారిత్రక క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో జరిగిన భారత్-ఆస్ట్రేలియా క్రీడా సంబంధాల వేడుకలో మోదీ పాల్గొన్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, విక్టోరియా ప్రీమియర్ జెసింటా అలన్‌తో కలిసి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అక్కడ క్రికెట్, కబడ్డీ, ఆస్ట్రేలియన్ రూల్స్ ఫుట్‌బాల్ ఆడుతున్న యువ క్రీడాకారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమానికి ఆస్ట్రేలియా క్రీడా దిగ్గజాలైన స్టీవ్ వా, లీసా స్థలేకర్ వంటి వారు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ కలిసి 'భారత్-ఆస్ట్రేలియా క్రీడా సహకార రోడ్‌మ్యాప్'ను ప్రారంభించారు. ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో క్రీడలు, సాంస్కృతిక మార్పిడి, ప్రజల మధ్య సంబంధాలు కీలక స్తంభాలని ఈ రోడ్‌మ్యాప్ నొక్కి చెబుతోంది. భవిష్యత్ దశాబ్దంలో క్రీడా రంగంలో సహకారానికి అపారమైన అవకాశాలున్నాయని మోదీ అన్నారు. భారత్ 2030లో కామన్వెల్త్ క్రీడలకు, ఆస్ట్రేలియా 2032లో బ్రిస్బేన్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నాయని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో క్రీడలు, సంబంధిత పరిశ్రమలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంచుకోవడానికి ఇది ఒక సహజమైన అవకాశమని ఆయన వివరించారు. ఇదే సమయంలో ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టుకు మోదీ అభినందనలు తెలిపారు. క్రీడా నైపుణ్యం, యువత భాగస్వామ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి రంగాల్లో కలిసి పనిచేయడానికి గొప్ప అవకాశాలున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# రామ మందిర నిర్మాణ పనులన్నీ జులై 30నాటికి పూర్తవుతాయి

అయోధ్యలోని రామ మందిర ప్రధాన నిర్మాణ పనులు జులై 30 నాటికి పూర్తి కానున్నాయి. ఆలయ నిర్మాణం తుది దశకు చేరుకుందని ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్, ప్రధాని మోదీ మాజీ ముఖ్యకార్యదర్శి నృపేంద్ర మిశ్రా వెల్లడించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు తెలిపారు. ఆలయానికి అనుబంధంగా నిర్మిస్తున్న స్మారక నిర్మాణాల్లో ఎక్కువ భాగం పూర్తయ్యాయని నృపేంద్ర మిశ్రా చెప్పారు. నిరంతరం వెలిగే అఖండ జ్యోతి ఏర్పాటుకు సంబంధించిన పని మాత్రమే మిగిలి ఉందని, మిగతా నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని వివరించారు. మరో స్మారక నిర్మాణం కూడా జులై చివరి నాటికి పూర్తవుతుందని, దీంతో ఆలయ ప్రధాన నిర్మాణ కార్యక్రమాలు పూర్తిగా ముగుస్తాయని పేర్కొన్నారు. ప్రధాన ఆలయ నిర్మాణం పూర్తయినప్పటికీ ఆలయ సముదాయానికి వెలుపల చేపడుతున్న కొన్ని మౌలిక వసతుల పనులు మరికొంత కాలం కొనసాగనున్నాయని మిశ్రా తెలిపారు. సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవైన ప్రహరీ గోడ నిర్మాణాన్ని సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అలాగే ఆలయ సముదాయానికి బయట నిర్మిస్తున్న ఆడిటోరియం పనులు నవంబర్ లేదా డిసెంబర్ వరకు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించారు.



**20 గ్యాలరీలతో రామ్ కథా సంగ్రహాలయం**

భక్తులకు శ్రీరాముడి చరిత్ర, సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఆధునిక సాంకేతికతతో పరిచయం చేసేలా రూపొందిస్తున్న 'రామ్ కథా సంగ్రహాలయ్' పనులపై కూడా మిశ్రా వివరాలు వెల్లడించారు. ఈ మ్యూజియంలో ఏర్పాటు చేయనున్న 20 గ్యాలరీలకు సంబంధించిన కథా రూపకల్పన పూర్తయిందని చెప్పారు. గ్యాలరీల్లో వినియోగించనున్న సాంకేతికత, వీడియో ప్రదర్శనలపై తుది నిర్ణయాలు తీసుకునేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**'నిర్వహణ బాధ్యతలు నా పరిధిలో లేవు'**

ఆలయానికి రోజూ భారీ సంఖ్యలో తరలివస్తున్న భక్తుల నిర్వహణ, రద్దీ నియంత్రణ వంటి అంశాలపై అడిగిన ప్రశ్నకు నృపేంద్ర మిశ్రా ఈ విధంగా స్పందించారు. ఆలయ నిర్వహణ వ్యవస్థను తాను పరిశీలించలేదని, ఆ బాధ్యత తన పరిధిలోకి రాదని స్పష్టం చేశారు. ప్రధాన ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన అనుబంధ ప్రాజెక్టులు కూడా దశలవారీగా పూర్తికానుండటంతో, అయోధ్య రామమందిర సముదాయం మరింత సమగ్ర రూపాన్ని సంతరించుకోనుంది. ఇప్పటికే దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు అయోధ్యకు చేరుకుంటుండగా, పూర్తి స్థాయి అభివృద్ధి అనంతరం భక్తులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

**విరాళాల చోరీపై స్పందన**

రామమందిర విరాళాల చోరీ కేసుపై కూడా మిశ్రా స్పందించారు. దీనిని నేను పూర్తిగా కానుకల చోరీకి సంబంధించిన ఘటనగానే భావిస్తున్నా. ఇది మాకు ఒక మచ్చ అని మా కోశాధికారి స్వామి గోవింద్ దేవ్ గిరి పేర్కొన్నారు. ఒక రకంగా చెప్పాలంటే, ఇది తీవ్రమైన అవమానకరమైన విషయం. రామమందిరంలో ఇలాంటి ఘటన జరగడం మనందరికీ సిగ్గుచేటు. ఇది పరిపాలనాపరమైన ఏర్పాట్లకు సంబంధించిన సమస్య. వ్యవస్థను మెరుగుపరుస్తామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని నాకు పూర్తి నమ్మకం ఉంది' అని నృపేంద్ర మిశ్రా పేర్కొన్నారు. ఇక అయోధ్య విరాళాల చోరీపై నిష్పాక్షిక దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఈ నెల 13న విచారణ చేపట్టనుంది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి.మోహనతో కూడిన ధర్మాసనం ముందుకు ఈ వ్యాజ్యం వెళ్లనుంది. మొత్తం రూ.2-3 కోట్లు చోరీ చేసినట్లు సిట్ గుర్తించింది. రామాలయ విరాళాల కౌంటింగ్ కేంద్రాల నుంచి రూ.500 నోట్లతో మొదలుపెట్టి రెండు మూడు నెలల్లోనే ఈ భారీ మొత్తాన్ని దొంగతనం చేసినట్లు తెలిపారు.

# న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్లకు కోర్టు నోటీసులు

వాషింగ్టన్: డొనాల్డ్ ట్రంప్ కొత్త విమానం గురించి వార్త రాసినందుకు అమెరికా వార్తా పత్రిక న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్‌లకు కోర్టు నోటీసులు జారీ అయ్యాయి. ఖతర్ బహుమతిగా ఇచ్చిన విమానాన్ని డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడి అధికారిక విమానంగా మార్చిన సంగతి, వారం రోజుల క్రితమే ఇది అందుబాటులోకి వచ్చిన విషయమూ తెలిసిందే. అయితే ఈ కొత్త విమానంలో భద్రతా వ్యవస్థలను ప్రశ్నిస్తూ న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్లు వార్తలు ప్రచురించారు. దీనిపై శుక్రవారం తమ రిపోర్టర్లు జూలియన్ ఈ. బార్న్స్, ఎరిక్ లిప్టన్, టైలర్ పేజర్, ఎరిక్ ష్మిట్లకు నోటీసులు జారీ అయినట్లు న్యూయార్క్ టైమ్స్ తెలిపింది. రానున్న బుధవారం మాన్‌హాటన్‌లోని ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ ముందు సాక్ష్యం ఇవ్వాలన్నది ఈ నోటీసుల సారాంశం. ఫెడరల్ ఏజెంట్లు కొంతమంది జర్నలిస్టుల ఇళ్లకు వెళ్లి మరీ నోటీసులు జారీ చేయడం గమనార్హం.



**ఇదీ నేపథ్యం...**

డొనాల్డ్ ట్రంప్ గత వారం కొత్త ఎయిర్ ఎయిర్ ఫోర్స్‌వన్‌లో టర్కీలో జరిగిన నాటో సదస్సుకు వెళ్లారు. అయితే బుధవారం మాత్రం పాత ఎయిర్ ఫోర్స్--వన్‌లో ఇంగ్లాండ్‌లోని మిల్డెన్ హాల్లో ఉన్న రాయల్ ఎయిర్‌ఫోర్స్ కేంద్రానికి వెళ్లారు. ఆసక్తిక రంగా కొత్త విమానమూ అక్కడకు వెళ్లింది. తిరుగు ప్రయాణంలో ట్రంప్ కొత్త విమానంలో తిరిగి వచ్చారు. అమెరికా -- ఇరాన్‌ల మధ్య కాల్పుల ఒప్పందం విఫలమైన సందర్భం లోనే విమానాల మార్పు జరిగింది. అమెరికా ఇరాన్‌పై దాడులు చేయగా ఇరాన్ మూడు గల్ఫ్ అరబ్ దేశాలపై క్షిపణులు ప్రయోగించింది. ఈ నేపథ్యంలో 40 కోట్ల డాలర్ల ఖర్చుతో మార్పులుచేర్పులు చేసిన కొత్త ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ఆధునిక భద్రత వ్యవస్థలు లేవేమో అన్న అనుమానం తో న్యూయార్క్ టైమ్స్ ఒక కథనాన్ని ప్రచురించింది. భద్రతా దళాల సూచనల మేరకు అధ్యక్షుడు పాత విమానంలో వెళ్లారని తెలిపింది. అయితే ట్రంప్ వాటిని ఖండించారు. సైనికులకు కొత్త ఎయిర్‌ఫోర్స్‌వన్‌ను చూపేందుకే మిల్డెన్‌హాల్‌లో ఆగినట్లు సోషల్ మీడియాలో తెలిపారు. వైట్ హౌస్ కొత్త విమానంలో భద్రతా లోపాలు లేవని స్పష్టం చేసింది. న్యూయార్క్ టైమ్స్ రిపోర్టర్లకు నోటీసులు జారీ చేసిన విషయంపై శనివారం వరకూ వైట్‌హౌస్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు.

## ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి నూతన సాంకేతికతలు యుద్ధ స్వరూపాన్ని మారుస్తున్నప్పటికీ, అంతిమంగా విజయాన్ని నిర్ణయించేది సంప్రదాయ సైనిక సామర్థ్యాలు, శిక్షణ పొందిన సైనికులు, దేశ సంకల్పమేనని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. నేడు విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో 'ఐఎన్ఎస్ మహేంద్రగిరి' యుద్ధనౌకను నౌకాదళంలోకి ప్రవేశపెట్టిన అనంతరం ఆయన ప్రసంగించారు. భవిష్యత్ యుద్ధాలు ఏఐతో జరగవచ్చేమో గానీ, వాటిని గెలిచేది మాత్రం మన సైనికులు, విశ్వసనీయ సైనిక బలంతోనేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. "నూతన సాంకేతికతలు యుద్ధ స్వభావాన్ని మార్చిన మాట వాస్తవమే. కానీ, సంప్రదాయ యుద్ధ సామర్థ్యాల ప్రాధాన్యతను అవి ఏమాత్రం తగ్గించలేదు. యుద్ధం ప్రాథమిక సూత్రాలను నెరవేర్చడానికి బలమైన సంప్రదాయ సామర్థ్యాలు నేటికీ ఎంతో అవసరం. కేవలం కొత్త టెక్నాలజీపై ఆకర్షణతో సంప్రదాయ సైనిక శక్తిని నిర్లక్ష్యం చేసిన దేశాలు భారీ మూల్యం చెల్లించుకున్నాయని చరిత్ర మనకు గుర్తుచేస్తోంది" అని వివరించారు. నూతన టెక్నాలజీ, సంప్రదాయ వేదికలు ఒకదానికొకటి పోటీ కాదని, అవి పరస్పర పూరకాలు అని రక్షణ మంత్రి తెలిపారు. "ఒక సంప్రదాయ వేదిక కొత్త టెక్నాలజీ లేకుండా బలహీనపడుతుంది, అదే సమయంలో టెక్నాలజీకి ఒక వేదిక అవసరం. అందుకే, రెండు రంగాల్లోనూ రాణిస్తూ, వాటి మధ్య సమతుల్యం పాటించాలనేది భారత విధానం. భవిష్యత్ సాంకేతికతలపై పెట్టుబడులు పెడుతూనే, మన సంప్రదాయ సామర్థ్యాలను నిరంతరం పదునుపెట్టుకుంటాం. ఐఎన్ఎస్ మహేంద్రగిరి ఈ సంకల్పానికి, నిబద్ధతకు ప్రతీక" అని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' వంటి సైనిక చర్యలు.. సంప్రదాయ, ఆధునిక సామర్థ్యాలను సమర్థవంతంగా మేళవించగల భారత శక్తిని నిరూపించాయని రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. ఆత్మరక్షణకే కాకుండా అవసరమైనప్పుడు శత్రువుపై నిర్ణయాత్మకమైన దెబ్బకొట్టి, వారిని పూర్తిగా నిర్మూలించగల సత్తా భారత్‌కు ఉందని ఈ ఆపరేషన్ రుజువు చేసిందని పేర్కొన్నారు. యుద్ధనౌకల నిర్మాణం కేవలం నౌకాదళాన్ని బలోపేతం చేయడమే కాదని, అది దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త శక్తినిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. "ఒక యుద్ధనౌక నిర్మాణం అంటే ఒక పరిశ్రమల వ్యవస్థను నిర్మించడమే. ఉక్కు, ఎలక్ట్రానిక్స్, సెన్సార్లు, ప్రొపల్షన్ సిస్టమ్స్, సాఫ్ట్‌వేర్, లాజిస్టిక్స్ వంటి ఎన్నో రంగాలను ఇది ముందుకు నడిపిస్తుంది. దీనివల్ల లక్షలాది మందికి ఉపాధి లభిస్తుంది, కొత్త టెక్నాలజీలు అభివృద్ధి చెందుతాయి, దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుంది" అని తెలిపారు. భారత్‌ను నౌకా నిర్మాణ రంగంలో గ్లోబల్ హబ్‌గా నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, దీనికోసం 'మారిటైమ్ ఇండియా విజన్ 2030'పై వేగంగా పనిచేస్తున్నామని చెప్పారు. మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్, షిప్‌బిల్డింగ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ స్కీమ్ వంటి పథకాల ద్వారా ఈ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

## వియత్నాంలో ఘోర ప్రమాదం..



వియత్నాంలో భారత పర్యాటకులతో ప్రయాణిస్తున్న ఒక స్పీడ్ బోట్ సముద్రంలో బోల్తా పడి మునిగిపోయింది. ఫు క్వాక్ ద్వీపం సమీపంలో శనివారం ఉదయం చోటుచేసుకున్న ఈ ఘోర ప్రమాదంలో కనీసం 15 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ప్రతికూల వాతావరణం పరిస్థితుల కారణంగానే ఈ దుర్ఘటన జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఓషన్ పెరల్ ఐలాండ్ కంపెనీకి చెందిన 'ఏజీ-26751' అనే పర్యాటక స్పీడ్ బోటులో భారత పర్యాటకులు సిబ్బందితో కలిసి విహారయాత్రకు వెళ్లారు. ఫు క్వాక్ దీవి సమీపంలోని హోన్ మే రుట్ న్గోయి ప్రాంతంలో ప్రయాణిస్తున్న సమయంలో, బలమైన గాలులు మరియు అలల ఉధృతికి పడవ అదుపుతప్పి బోల్తా పడింది. స్థానిక అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు సుమారు 21 మందిని రక్షించగా, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రులకు తరలించారు. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఒక మొబైల్ కంపెనీ తరఫున సుమారు 250 మంది డిస్ట్రిబ్యూటర్లు వియత్నాం పర్యటనకు వెళ్లారు. వీరిలో ఆంధ్రప్రదేశ్?కు చెందిన వారు 35 మంది, తెలంగాణకు చెందిన వారు 40 మంది ఉన్నారు. మృతుల్లో మచిలీపట్నంకు చెందిన డిస్ట్రిబ్యూటర్ గిల్లి కిశోర్ భార్య జయశ్రీ, కడపకు చెందిన ముడియం శ్రీధర్ ఉన్నట్లు గుర్తించారు. గిల్లి కిశోర్ పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు సమాచారం. కడపకు చెందిన నయీమ్ అనే డిస్ట్రిబ్యూటర్ ఆ బోటు ఎక్కకపోవడంతో తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మొత్తం ఐదు బోట్లలో పర్యాటకులు విహారానికి వెళ్లగా, అందులో ఒక బోటు ప్రమాదానికి గురైంది. ఈ విషాద ఘటనపై వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం తక్షణమే స్పందించింది. ప్రమాదాన్ని ధ్రువీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన కార్యాలయం, సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొంది. బాధితుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు హో చి మిన్ సిటీ, హనోయ్‌లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. ఇందుకోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను (084 36 281 7930, 084 91 552 37 14, 084 33 452 0414, 084 91 308 9165) కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు.

## 17 ఏళ్లకే అరుదైన గౌరవం.. 300 మంది అమెరికా నేవీ క్యాడెట్స్‌కు లీడర్‌గా భారత సంతతి విద్యార్థిని

**యూఎస్ నేవీ కెడెట్ ప్రోగ్రాంలో భారత సంతతి యువతికి అరుదైన గౌరవం**

**17 ఏళ్ల రిధి చౌహాన్.. 300 మంది విద్యార్థుల బెటాలియన్‌కు కమాండింగ్ ఆఫీసర్**

**న్యూయార్క్‌లోని హైస్కూల్‌లో అత్యున్నత క్యాడెట్ ర్యాంకు సాధించిన విద్యార్థిని**

**రాజస్థాన్ మూలాలున్న రిధి.. భవిష్యత్తులో నేవల్ ఆఫీసర్ కావడమే లక్ష్యమని వెల్లడి**

అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ యువతి చిన్న వయసులోనే అరుదైన ఘనత సాధించి అందరి ప్రశంసలు అందుకుంటోంది. 17 ఏళ్ల రిధి చౌహాన్, న్యూయార్క్‌లోని ఓ హైస్కూల్‌లో నేవీ జూనియర్ రిజర్వ్ ఆఫీసర్స్ ట్రైనింగ్ కార్ప్స్ (ఎన్‌జీఆర్ఓటీసీ) ప్రోగ్రాంలో అత్యున్నత క్యాడెట్ ర్యాంకును కైవసం చేసుకుంది. సుమారు 300 మంది విద్యార్థులున్న బెటాలియన్‌కు 'బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్'గా బాధ్యతలు చేపట్టింది. క్వీన్స్‌లోని బెంజమిన్ ఎన్. కార్డోజో హైస్కూల్‌లో ఈ గౌరవం దక్కించుకుంది. ఈ ఉన్నత పదవిలో భాగంగా రిధి వారానికి నాలుగు రోజులు తన బెటాలియన్‌లోని క్యాడెట్ల డ్రిల్ ప్రాక్టీస్, శిక్షణ, కార్యకలాపాలు, సంక్షేమాన్ని పర్యవేక్షిస్తుంది. ఇందుకోసం తరచుగా ఉదయం 7 గంటల కన్నా ముందే పాఠశాలకు చేరుకుంటుంది. యూఎస్ నేవీ సహకారంతో నడిచే ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, బృంద స్ఫూర్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యం. ఈ పదవిని చేపట్టడం ద్వారా ఈ ప్రోగ్రాంలో విద్యార్థి నాయకత్వానికి అత్యున్నత శిఖరానికి చేరినట్టయింది. ఈ స్థాయికి రావడానికి ముందు రిధి అకడమిక్ కమాండర్, స్టెమ్ (ఎస్‌టీఈఎం) కమాండర్, ప్లాటూన్ లీడర్ వంటి పలు కీలక హోదాల్లో సమర్థవంతంగా పనిచేసింది. ఆమె అకడమిక్ కమాండర్‌గా ఉన్నప్పుడు, పాఠశాల బృందం వరుసగా రెండేళ్లు జాతీయ స్థాయి లీడర్‌షిప్ అండ్ అకడమిక్ బౌల్ రెండో రౌండ్‌కు అర్హత సాధించింది. స్టెమ్ కమాండర్‌గా, యూనిట్ కోసం మొట్టమొదటి 'సీపెర్చ్' అనే అండర్‌వాటర్ రోబోట్‌ను నిర్మించడంలో క్యాడెట్లకు నాయకత్వం వహించింది. తన పదవీకాలంలో 200 మందికి పైగా తోటి క్యాడెట్లకు మార్గనిర్దేశం చేసింది.

# గుండెపోటుతో మృతి చెందిన సింగర్ జానకి




ప్రముఖ గాయని ఎస్.జానకి(88) కన్నుమూశారు. వయోభారంతో ఇబ్బందిపడుతున్న ఈమె మైసూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శనివారం(జూలై 11) సాయంత్రం గుండెపోటుతో మరణించారు. అమెరికాలో ఉంటున్న కుమారుడు కొన్నాళ్ల క్రితం చనిపోవడంతో మనోవేదనకు గురయ్యారు. ఆ బాధకి తోడు అనారోగ్య సమస్యల కారణంగా ఇప్పుడు తుదిశ్వాస విడిచారు. ఈ క్రమంలోనే సినీ ప్రముఖులు నివాళి అర్పిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా, రేపల్లె సమీపంలోని పల్లపట్ల గ్రామంలో 1938 ఏప్రిల్ 23న జన్మించారు. చిన్నతనం నుంచే సంగీతంపై మక్కువ పెంచుకుని, నాదస్వరం విద్వాంసుడు పైడిస్వామి వద్ద ప్రాథమిక పాఠాలు నేర్చుకున్నారు.

సినీ ప్రస్థానం: 1957లో తమిళ చిత్రం 'విధియిన్ విలయాత్తు' ద్వారా నేపథ్య గాయనిగా ప్రస్థానం ప్రారంభించారు. అదే ఏడాది 'ఎమ్మెల్యే' చిత్రంలో 'నీతియే జయమౌనురా' అనే పాట పాడారు. చిన్న పిల్లల గొంతు నుండి ముసలివారి వరకు ఏ వయసు పాత్రకైనా సరిపోయేలా తన స్వరంలో మార్పులు (ఎశీఱఎవ వీశీఒబ్రీఫ్ఱశీఅ) చేయడం ఆమె ప్రత్యేకత.సంగీత ప్రయాణం: లెజండరీ గాయకుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యంతో ఆమె పాడిన యుగళ గీతాలు భారతీయ సంగీత చరిత్రలో మైలురాళ్ళుగా నిలిచాయి. 17 భాషల్లో 50వేలకు పైగా పాటలు పాడారు ఎస్ జానకి.

**పురస్కారాలు**

జాతీయ అవార్డులు: ఉత్తమ నేపథ్య గాయనిగా 4 సార్లు జాతీయ చలనచిత్ర అవార్డులను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి 12 నంది అవార్డులతో పాటు వివిధ దక్షిణాది రాష్ట్రాల నుండి 30కి పైగా అవార్డులు పొందారు. 1986లో కలైమామణి అవార్డు, 1997లో ఫిలింఫేర్, 2002లో అచీవర్ అవార్డు, 2005లో జేసుదాసు అవార్డులు ఆమెను వరించాయి. 2009లో మైసూర్ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ పొందారు. 2015లో సైమా లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, 2017లో వేటూరి జీవిత సాఫల్య పురస్కారం ఆమెకు లభించాయి. మౌనపోరాటం చిత్రానికి సంగీత దర్శకత్వం వహించారు జానకి. పద్మభూషణ్ తిరస్కరణ: 2013లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పద్మభూషణ్' పురస్కారాన్ని, దక్షిణాది కళాకారులకు గుర్తింపు ఆలస్యంగా లభిస్తోందని నిరసిస్తూ ఆమె గౌరవపూర్వకంగా తిరస్కరించారు.

# అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు..

## 'లెనిన్' సక్సెస్ మీట్‌లో నాగార్జున ఎమోషనల్ స్పీచ్ వైరల్!



అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంటున్న నేపథ్యంలో చిత్రబృందం ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కింగ్ నాగార్జున చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా అక్కినేని అభిమానులపై ఆయన వ్యక్తం చేసిన ప్రేమ, కృతజ్ఞతలు అభిమానులను భావోద్వేగానికి గురిచేశాయి. వేదికపై మాట్లాడిన నాగార్జున, అక్కినేని అభిమానుల సహనాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు. అఖిల్‌కు ఒక బ్లాక్‌బస్టర్ రావాలని ఇన్నేళ్లు ఎంతో ఓపికగా ఎదురు చూశారు. నాగచైతన్యకు 'తండేల్' లాంటి విజయం రావాలని ఎలా ఎదురుచూశారో, అదే ప్రేమతో అఖిల్ కోసం కూడా నిలబడ్డారు. మీ అందరికీ మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. హృదయపూర్వక ధన్యవాదాలు" అంటూ ఎమోషనల్‌గా మాట్లాడారు. నాగార్జున తన ప్రసంగంలో నాగచైతన్య నటిస్తున్న 'తండేల్' చిత్రాన్ని ప్రస్తావించడం కూడా చర్చనీయాంశమైంది. అభిమానుల విశ్వాసం, సహనం వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు అంటూ 'లెనిన్' సక్సెస్ మీట్‌లో నాగార్జున ఎమోషనల్ స్పీచ్ ఇచ్చారు. అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంటున్న నేపథ్యంలో చిత్రబృందం ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కింగ్ నాగార్జున చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా అక్కినేని అభిమానులపై ఆయన వ్యక్తం చేసిన ప్రేమ, కృతజ్ఞతలు అభిమానులను భావోద్వేగానికి గురిచేశాయి. 'ఏజెంట్' సినిమా తర్వాత దాదాపు మూడేళ్ల విరామం తీసుకున్న అఖిల్, ఈసారి కథ ఎంపికలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి దర్శకుడు మురళీకిషోర్ అబ్బూరు చెప్పిన 'లెనిన్' కథను ఎంచుకున్నారు. సినిమా కోసం తన లుక్, బాడీ లాంగ్వేజ్, నటనలో కూడా మార్పులు తీసుకువచ్చారు. ఆ కృషికి ఇప్పుడు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇక అక్కినేని అభిమానులు కూడా మొదటి రోజు నుంచే సినిమాకు బలమైన మద్దతు అందించారు. అడ్వాన్స్ బుకింగ్స్, థియేటర్ల వద్ద కనిపించిన సందడి, సోషల్ మీడియాలో వస్తున్న స్పందన చూస్తుంటే అఖిల్‌కు చాలా కాలం తర్వాత ఒక మంచి కమర్షియల్ సక్సెస్ దక్కినట్లేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్, ఇంటర్వెల్ ట్విస్ట్, క్లైమాక్స్ ఎమోషన్స్‌తో పాటు ఎస్. థమన్ అందించిన నేపథ్య సంగీతం కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని రివ్యూలు చెబుతున్నాయి. ముఖ్యంగా అఖిల్ నటనలో వచ్చిన పరిణతి ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలిచిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# నాదీ అదే బాట



'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' సినిమాతో హీరోయిన్‌గా పరిచమైన తెలుగు అమ్మాయి శివానీ నగరం. మొదటి సినిమాతోనే ప్రేక్షకుల మనసులు దోచుకుంది. రెండో సినిమా 'లిటిల్ హార్ట్స్'తో సూపర్ హిట్ కొట్టేసింది. అందులో ఆమె పోషించిన కాత్యాయని పాత్ర బాగా హైలెట్ అయింది. ముచ్చటగా మూడో చిత్రం 'హే బలవంత్'లోనూ మెరిసి మరో విజయాన్ని అందుకున్న ఈ ముద్దుగుమ్మ కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నది. ఈ సందర్భంగా శివానీ పంచుకున్న కార్వాన్ కబుర్లు ఇవి.. నేను పుట్టింది, పెరిగింది అంతా హైదరాబాద్‌లోనే. చిన్నప్పుడే కూచిపూడి నేర్చుకున్నాను. పెద్దాయ్యాక కొన్నిరోజులు కూచిపూడి డ్యాన్స్ టీచర్‌గా పనిచేశాను. సినిమాల్లోకి రాకముందు పాకెట్ మనీ కోసం నా తమ్ముడితో కలిసి హౌస్ ఈవెంట్లు, లైవ్ బ్యాండ్స్, బర్త్‌డే పార్టీలు లాంటి ఈవెంట్లలో పాటలు పాడేదాన్ని. అలా వచ్చిన డబ్బును ఇద్దరం పంచుకునేవాళ్లం. నా మొదటి సినిమాలో పాట పాడాలనుకున్నా కుదరలేదు. నేనే నటించే సినిమాలో ఎప్పటికైనా ఓ గీతాన్ని ఆలపిస్తాను. ఈ మధ్య సోషల్‌మీడియాలో చాలామంది ఒక విషయాన్ని పూర్తిగా వినకుండానే జడ్జ్ చేస్తున్నారు. నా విషయంలోనూ అదే జరిగింది. ఓ ఇంటర్వ్యూలో ఆధ్యాత్మికత గురించి మాట్లాడుతూ.. కేదార్‌నాథ్, రామకోటి రాయడం, షిర్డీ, తిరుమల తిరుపతి శ్రీవారి దర్శనం గురించి చెప్పుకొచ్చాను. శ్రీవారి దర్శనం విషయంలో నా అనుభూతిని పంచుకున్న తీరును అపార్థం చేసుకున్నారు. ఆ విషయంలో క్షమాపణలు కూడా చెప్పాను.

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాను. ఫొటోలు, సినిమా అప్‌డేట్లను షేర్ చేస్తుంటాను. ప్రకృతిని చూస్తే నన్ను నేను మర్చిపోతా. అందుకే తరుచూ రోడ్ ట్రిప్‌లకు వెళ్తుంటా. ఫంక్షన్లు, పండుగలకు చీరకట్టు, లెహంగాల్లో సంప్రదాయంగా తయారవుతాను.

'అంతర్గత' షార్ట్‌ఫిల్మ్‌తో నటిగా అడుగులు వేశాను. ఆ తర్వాత 'మిస్టర్ గర్ల్‌ఫ్రెండ్' వెబ్‌సిరీస్‌లోనూ నటించాను. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు'లో అవకాశం ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో చూసి ఆడిషన్‌కు వెళ్లాను. స్నేహితురాలి పాత్ర కోసం వెళితే ఏకంగా హీరోయిన్‌నే చేశారు.

రెండో సినిమాకే అవార్డు రావడమనేది చాలా సంతోషించే విషయం. 2025 సంవత్సరానికి గాను ప్రదానం చేసిన 'కళావేదిక ఎన్టీయార్' అవార్డులలో ఏకంగా ఆరు పురస్కారాలు 'లిటిల్ హార్ట్స్' చిత్రమే గెలుచుకున్నది. అందులో నాకు ఉత్తమ నటి అవార్డు దక్కడం నా సినీ కెరీర్‌లో తొలిమెట్టుగా భావిస్తున్నాను.

తెలుగు అమ్మాయినే అయినా ఇతర భాషల్లోనూ సినిమాలు చేయాలనే కోరిక ఉంది. అందుకే తమిళంలో ఎంట్రీ ఇస్తున్నాను. శివరాజ్ కుమార్ లాంటి సీనియర్ యాక్టర్‌తో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉంది. గతంలో శ్రీదివ్య, అంజలి, బిందుమాధవి, ఆనంది లాంటి తెలుగమ్మాయిలు తమిళ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చున్నారు. నాదీ అదే బాట.




# 'ఆడుకున్నదిక్కడే' పాట రిలీజ్

కుటుంబ బంధాలు, మానవ సంబంధాల విలువలు ఆవిష్కరిస్తూ తీసిన సినిమా 'వెంకట్రామయ్య గారి తాలుకా'. ఈనెల 17న థియేటర్లలో రిలీజ్ కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీలోని మూడో పాట 'ఆడుకున్నదిక్కడే' లిరికల్ వీడియోని ప్రముఖ దర్శకుడు వి.వి. వినాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సినిమా మంచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఇప్పుడు విడుదల చేసిన ఆడుకున్నదిక్కడే పాట కూడా ప్రతి ఒక్కరిని హృదయానికి హత్తుకునేలా ఉంటుంది. కథలోని భావోద్వేగాలను ప్రతిబింబించే ఈ గీతం ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుందని టీమ్ చెప్పింది. దినేష్ కుమార్, దివిజ ప్రభాకర్ హీరోహీరోయిన్లుగా నటించారు. సతీష్ ఆవాల దర్శకుడు. కోమలి మహేందర్, తొట్టె సోమేష్ సారిపల్లి సంయుక్తంగా నిర్మించారు.

# డిసెంబర్‌లో 'ఇడుపు కాయితం'!




తెలంగాణ ఫోక్ డ్యాన్సర్ నాగదుర్గ, ప్రియదర్శి జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఇడుపు కాయితం'. తెలంగాణ ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వంశీరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై బన్నీవాసు, సుకుమార్ నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా లాంఛనంగా పూజా కార్యక్రమాలు జరుపుకుంది.'ఇడుపు కాయితం'సినిమా టైటిల్ నేపథ్యంగా సాగిన చర్చ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. టైటిల్ తోనే ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. అతి తక్కువ టైమ్ లో మరే చిత్రానికీ లేనంతగా ఈ సినిమా వార్తల్లో నిలిచింది. దీంతో ప్రేక్షకుల దృష్టిని ఈ సినిమా బాగా ఆకర్షిస్తోంది. సినిమా పూజా కార్యక్రమాల సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. "ఇడుపు కాయితం" త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. ఈ సినిమాను డిసెంబర్ ఫస్ట్ వీక్ లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రేజీ మూవీకి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలో దర్శక నిర్మాతలు షేర్ చేసుకోనున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967